# ASHTAVADHANAM

Organized by

## DEPARTMENT OF TELUGU

25th June, 2018





Guests arriving to the Programme






Welcoming the guests by Sri R. Jitendra Kumar, Lecturer in Telugu






Prayer Song

Lightening of the lamp












Participants at the Programme





Aarsha Vidya Sagara, Madhura Bharathi Sri Acharya Mallapragada Sriman Narayana Murthy



Dr. Narayanam Suresh Babu, Lecturer, Dept. of Sanskrit, Andhra Loyola College




Dr. Allamsetti Naga Jyothi, Head, Dept. of Telugu, SDMSM Kalasala, Vijayawada




Sri K. Manmadha Rao, Lecturer in Telugu, PB Siddhartha College, Vijayawada



Dr. V. Naga Manga Devi, Lecture in Telugu, Maris Stella College, Vijayawada



Sri K. Srinivasa Rao, Teacher in Telugu, SKPVV Hindi High School, Vijayawada



Dr. JV Chalapathi Rao, Head, Dept. of Telugu,
KBN College, Vijayawada




Asamana Avadhana Sarvabhouma, Kasee Kavi
Dr. P. Syamala Nanda Prasad (Avadhani)

# ASHTAVADHANAM

## 25th June, 2018

## REPORT

కేబిస్ కాలేజీ తెలుగు విభాగం 25 జూన్, 2018 న అష్టావధానం కార్యక్రమమును నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు అవధాని డా. పాలపర్తి శ్యామలానంద ప్రసాద్, అసమాన అవధాన సార్వభౌమ, కాశీ కవి, ఆచార్య మల్లాప్రగడ శ్రీమన్నారాయణ మూర్తి, ఆర్ష విద్య సాగర మధుర భారతి, డా. నారాయణం సురేష్ బాబు, సంస్కృతోపన్యాసకులు, ఆంధ్ర లయోలా కళాశాల, డా. అల్లంశెట్టి నాగజ్యోతి, ఆంధ్ర శాఖాధిపతి, ఎస్.డి.ఎం. సిద్ధార్థ మహిళా కళాశాల డా. గుమ్మా సాంబశివ రావు, విశ్రాంత ఉపప్రాచార్యులు, ఆంధ్ర లయోలా కళాశాల, శ్రీ ఖండాపు మన్మథ రావు, ఆంధ్రోపన్యాసకురాలు, మేరీస్ స్టెల్లా కళాశాల, శ్రీ కుంచం శ్రీనివాస రావు, తెలుగు ఉపాధ్యకులు, ఎస్.కె.పి.వి.వి. హిందూ హైస్కూలు , డా. జిల్లేపల్లి వేంకటాచలపతి రావు, తెలుగు విభాగాధిపతి, కె.బి.యస్ కళాశాల మరియు కప్పగంతు రామ కృష్ణ, తెలుగు విభాగాధిపతి, ఎస్. ఆర్. ఎస్. వి. బి. ఎడ్. కళాశాల అవధానులుగా వ్యవహరించారు.

ఈ కార్యక్రమానికి శ్రీ వంకదార హేమచంద్రరావు, కళాశాల పాలకవర్గ అధ్యక్షులు, శ్రీ తూనుగుంట్ల శ్రీనివాస్, కళాశాల పాలకవర్గ కార్యదర్శి,కరస్పాండెంట్ మరియు డా. వి. నారాయణ రావు, ప్రిన్సిపాల్ గౌరవ అతిధులుగా వ్యవహరించారు.

### అవధానం - విశిష్టత

చతుషష్టి కళా ప్రపంచంలో బహు విద్యల సమాహారమైన మహా విద్య, అవధాన విద్య, క్రమ క్రమముగా ఏకాగ్రత పొందిన మనసు చేయునట్టి వాఙ్మయ ప్రక్రియయే అవధానం. ధారణా శక్తిని కలిగి వుంది, పాండిత్యము మరియు ప్రతిభ తో కొనసాగే ఈ అవధాన విద్య సంస్కృతములో దృశ్యముగా కనిపించిన ఇతర బాషా సమాజాలలో అంతగా కనిపించక, కమ్మనైన మన తెలుగు బాషా సాహితీ ప్రపంచములో మాత్రము ప్రభంజనమై ప్రకాశిస్తోంది. ప్రాచీన కలం నుండి పేరొంది, ఆధునికాంధ్ర యుగాన్ని, తిరుపతి వేంకటకవుల ప్రస్థానం నుంచి మరింత సుస్థిర ప్రాతిపదికన ప్రాచుర్యం పొంది, ఎందరో పండిత కవుల సమాధారణతో అసమాన ధారణతో మేడసాని మోహన్, మాడుగుల నాగఫణిశర్మ, గరికపాటి నరసింహా రావు, పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ గార్ల వంటి ఎందరో పుంభావ సరస్వతుల వాళ్ళ ఈ అవధాన విద్య శిష్ట జనరంజకమై ప్రకాశిస్తుంది. అవధాని - ప్రచ్ఛకుల మధ్య కొనసాగే ఈ రసవంతమైన సాహితీ ప్రక్రియ, అష్టావధానము, శతావధానము, సహస్రావధానముగా విస్తరించి ప్రజానురంజకమై ఫరిఢవిల్లుతున్నది.

## గౌరవ అతిథులు

శ్రీ వంకదార హేమచంద్రరావు - కళాశాల పాలకవర్గ అధ్యక్షులు

శ్రీ తూనుగుంట్ల శ్రీనివాస్ - కళాశాల పాలకవర్గ కార్యదర్శి & కరస్పాండెంట్

## అధ్యక్షులు

డా॥ వి. నారాయణరావు - ప్రిన్సిపాల్.

## సలహామండలి

శ్రీ ఇ. వరప్రసాద్ - వైస్ ప్రిన్సిపాల్

డా॥ కె. నవీన్ కుమార్ - వైస్ ప్రిన్సిపాల్

శ్రీ పి. ఎల్. రమేష్ - ఎకడమిక్ & ప్లానింగ్ డైరెక్టర్

డా॥ వి. సుభాషిణి - జువాలజీ శాఖాధిపతి & IQAC - Convenor

## కార్యవర్గ సభ్యులు

డా॥ జె.వి. చలపతిరావు - ఆంధ్రశాఖాధిపతి, 9849556162

డా॥ జి. నాగరాజు - తెలుగు అధ్యాపకులు, 9949554030

శ్రీ ఆర్. జితేంద్రకుమార్ - తెలుగు అధ్యాపకులు, 7893789981

శ్రీ ఎస్. శివయ్య నాయక్ - తెలుగు అధ్యాపకులు, 9949126140

# కాకరపర్తి భావనారాయణ కళాశాల

(స్వయం ప్రతిపత్తి)

ESTD. 1965

(Sponsored by S.K.P.V.V. Hindu High Schools Committee)

Kothapet, VIJAYAWADA - 520 001, A.P.

ISO - 9001 - 2015 | NAAC "A" GRADE

C P E - U G C | nirf - 92nd RANK

తెలుగు వారి అపురూప సాహితీ ప్రక్రియ

## అష్టావధానము

## ఆహ్వానము

ముఖ్యఅతిథి : శ్రీ మండలి బుద్ధప్రసాద్

ఉపసభాపతి ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర శాసనసభ



అవధాని

కాశీకవి, అసమాన అవధాన సార్వభౌమ

డా॥ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్

సంచాలకులు

ఆర్షవిద్యాసాగర, మధురభారతి

ఆచార్య మల్లాప్రగడ శ్రీమన్నారాయణమూర్తి

తేది : ది. 25 జూన్ - 2018, సోమవారము

వేదిక : కె.బి.యన్ కళాశాల గ్రంథాలయ ప్రాంగణము

సభాకార్యక్రమం : ఉదయం గం. 9 : 30 ని॥లకు

కార్యనిర్వహణ

## తెలుగు విభాగం

కాకరపర్తి భావనారాయణ కళాశాల (స్వయం ప్రతిపత్తి)

ఆంధ్రదేశానికి సాంస్కృతిక రాజధాని అయిన విజయవాడ నందు 1906 వ సంవత్సరములో స్థాపించబడి 110 సంవత్సరాలకు పైగా ఘన చరిత్ర కలిగిన మా మాతృ సంస్థ అయిన ఎస్.కె.పి.వి.వి. హిందూ హైస్కూల్స్ కమిటీ మానస పుత్రిక మా కాకరపర్తి భావనారాయణ కళాశాల ( కె.బి.యన్ ). పవిత్ర కృష్ణానది తీరంలో అమ్మలగన్న అమ్మ కనకదుర్గమ్మ పాద సన్నిధిలో 1965 వ సంవత్సరములో ప్రారంభమై దినదినాభివృద్ధి చెందుతూ అనేక ఆధునిక కోర్సులతో, పరిపూర్ణమైన వసతులతో ISO గుర్తింపు, NAAC-A గ్రేడ్, ప్రతిష్ఠాత్మకమైన C.P.E అవార్డు NIRF-92 వ ర్యాంకు (జాతీయ స్థాయిలో) లాంటి పలు సువర్ణాక్షర ముద్రితమైన విజయాలను సాధించి రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీతలను కలిగి ఉండి, వేలాది మంది విద్యార్థులను, ఆణిముత్యాలుగా తీర్చిదిద్దుతూ, విద్యార్థులకు ఉన్నత జీవనోపాధిని కల్పిస్తూ, వారిని ఉద్యోగస్తులుగా సమాజానికి సగర్వంగా అందిస్తున్నది. కేవలం విద్యను అందించే విద్యాలయము మాత్రమే కాకుండా పరిపూర్ణ సాహితీ చైతన్య పోషణకు ఘనత వహించిన సాహితీ నిలయం మా కాకరపర్తి భావనారాయణ కళాశాల.

" ధీమన్యుని నుండి సామాన్యుని వరకు సారస్వతాభిలాషను కల్గిస్తూ సాహితీ వేత్తలకు ఆలోచనామృతాన్ని, యువతకు ఆలోచనాదృక్పథాన్ని కలిగించాలనే తపనతో సాహిత్యాభిలాషతో కాకరపర్తి భావనారాయణ కళాశాల తెలుగు విభాగం వారు నిర్వహిస్తున్న విశిష్ట సాహిత్య ప్రక్రియ అష్టావధానము" ఈ వేడుకకు సాహితీ ప్రియులు, అధ్యాపకులు విచ్చేసి ఈ వేడుకను ఆస్వాదించవల్సిందిగా ఆత్మీయ భావముతో సాదరంగా ఆహ్వానిస్తున్నాము.

### అవధానము - విశిష్టత :-

చతుష్షష్టి కళా ప్రపంచంలో బహు విద్యల సమాహారమైన మహా విద్య, అవధాన విద్య. క్రమ క్రమముగా ఏకాగ్రత పొందిన మనసు చేయునట్టి వాఙ్మయ ప్రక్రియయే అవధానము. ధారణా శక్తిని కలిగి ఉండి, పాండిత్యము మరియు ప్రతిభతో కొనసాగే ఈ అవధాన విద్య సంస్కృతంలో దృశ్యంగా కనిపించినా ఇతర భాషా సమాజాలలో అంతగా కనిపించక, కమ్మనైన మన తెలుగు భాషా సాహితీ ప్రపంచంలో మాత్రము ప్రభంజనమై ప్రకాశిస్తోంది. ప్రాచీన కాలం నుండి పేరొంది, ఆధునికాంధ్ర యుగాన్ని, తిరుపతి వేంకట కవుల ప్రస్థానం నుంచి మరింత సుస్థిర ప్రాతిపదికన ప్రాచుర్యం పొంది, ఎందరో పండిత కవుల సమాదరణతో అసమాన ధారణతో మేడసాని మోహన్, మాడుగుల నాగఫణిశర్మ, గరికపాటి నరసింహారావు, పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ గార్ల వంటి ఎందరో పుంభావ సరస్వతుల వల్ల ఈ అవధాన విద్య శిష్ట జనరంజకమై ప్రకాశిస్తున్నది. అవధాని-పృచ్ఛకుల మధ్య కొనసాగే ఈ రసవంతమైన సాహితీ ప్రక్రియ, అష్టావధానము, శతావధానము, సహస్రావధానముగా విస్తరించి ప్రజానురంజకమై ఫలిధవిల్లుతున్నది.

..... తెలుగు తల్లి పరవశించ .....

..... తెలుగుదనము పరిమళించ .....

..... తెలుగుభాషామతల్లి ముద్దుబిడ్డల సాండిత్యప్రకర్షను .....

యావత్ ప్రపంచానికి సగర్వంగా ..... చాటిచెప్పిన .....

మేరునగ ధీయుతమైన విద్య ..... అవధాన విద్య .....

అసమాన అవధాన సార్వభౌమ,
కాశీకవి



( అవధాని )
డా॥ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్

ఆర్ష విద్యాసాగర,
మధురభారతి



( సంచాలకులు )
ఆచార్య మల్లాప్రగడ శ్రీమన్నారాయణమూర్తి

### అంశములు :

నిషిద్ధాక్షరి - డా॥ నారాయణం సురేష్ బాబు,
సంస్కృతోపన్యాసకులు, ఆంధ్రలయోలా కళాశాల

దత్తపది - డా॥ అల్లంశెట్టి నాగజ్యోతి,
ఆంధ్రశాఖాధిపతి, ఎస్.డి.ఎం. సిద్ధార్థ మహిళా కళాశాల

సమస్య - డా॥ గుమ్మా సాంబశివరావు
విశ్రాంత ఉపప్రాచార్యులు, ఆంధ్రలయోలా కళాశాల

వర్ణన - శ్రీ ఖండాపు మన్మథరావు,
ఆంధ్రోపన్యాసకులు, పి.బి. సిద్ధార్థ కళాశాల

చిత్రాక్షరి - డా॥ వెలిదండ్ల నాగమంగాదేవి,
ఆంధ్రోపన్యాసకురాలు, మేరీస్ స్టెల్లా కళాశాల

ఆశువు - శ్రీ కుంచం శ్రీనివాసరావు,
తెలుగు ఉపాధ్యాయులు, ఎస్.కె.పి.వి.వి. హిందూ హైస్కూల్

పురాణ పఠనము - డా॥ జిల్లేపల్లి వేంకటాచలపతిరావు,
తెలుగు విభాగాధిపతి, కె.బి.యన్ కళాశాల

అప్రస్తుత ప్రసంగం - డా॥ కప్పగంతు రామకృష్ణ,
తెలుగు విభాగాధిపతి, ఎస్.ఆర్.ఎస్.వి. బి.ఎడ్. కళాశాల

